# ప్రశ్న:

## “ప్రతి స్థానిక సంఘానికి దేవుడు ఎట్టి అధికారాన్ని యిచ్చాడు?”

# జవాబు:

ఇద్దరు క్రైస్తవులు కలిసి ప్రభురాత్రి భోజనాన్ని ఆచరిస్తుంటే వారు క్రొత్త నిబంధన సంఘమైయుంటారు. కొన్ని సార్లు (అకుల, ప్రిస్కిల్లావలె) భార్యభర్తలే వారి “యింటనున్న సంఘమై” ఉంటారు (రోమా 16:5; 1 కొరింథీ. 16:19; కొలస్సీ. 4:15; ఫిలేమోను 2 కూడా చూడు). “ఎక్కడ యిద్దరు ముగ్గురు ప్రభువు నామమున కూడుకుంటారో,” ఆయన “వారి మధ్య ఉంటాడు” (మత్తయి 18:20).

కెంచుకీలోని నికోలాస్ విల్లేలో – ఒక క్రైస్తవ స్త్రీ (ఎవరి భర్త క్రైస్తవుడు కాడో), ఆమె ఆ పట్టణంలో మరొక క్రైస్తవ స్త్రీని ప్రభువు దినపు ఆరాధనా కార్యక్రమానికి తన యింటికి ఆహ్వానించింది, అలా ప్రభువు సంఘం స్థానికంగా ఆరంభమయ్యింది. వారిద్దరు కలిసి పాడారు, ప్రార్థించారు, లేఖనాలు చదివారు, ప్రభురాత్రి భోజనంలో పాలుపొందారు, వారిద్దరు కానుకలు ప్రతివారం భద్రం చేశారు. నికోలాస్ విల్లేలో యితర దేశ సువార్త కార్యక్రమమందు మనస్సు గలిగిన పెద్ద స్థానిక సంఘం ఆరంభమవ్వడానికి ఆ యిద్దరి స్త్రీల భక్తియే కారణం.

క్రొత్త నిబంధన సంఘానికి ఏమి బోధించాలనే దాని విషయంలో “అలా చెప్పు” అనే ఆధిక్యత లేదు ఏలయనగా “అపొస్తలుల బోధకే” అది పరిమితి చేయబడింది (అపొ. 2:42). అపొస్తలుల బోధ “పరలోకమందు” సిద్ధపరచబడింది, అపొస్తలులు కేవలం బూరలుగా మాత్రమే వినియోగింపబడ్డారు. “భూమిమీద మీరు దేనిని బంధించుదురో పరలోకమందు అది బంధించబడియుంటుంది [Gk.: *estai dedemena*]; భూలోకమందు మీరు దేనిని విప్పుదురో పరలోకమందు అది విప్పబడియుంటుందని (Gk.: *estai lelumena*) నేను మీతో నిశ్చయముగా చెప్పుచున్నానని” ప్రభువైన యేసు వారికి తెలియజేశారు (మత్తయి 18:18).

అంచె పద్ధతిలో మాట్లాడే వారి మాటలు అంత ప్రాముఖ్యమైనవి గనుక వారు “క్రీస్తుకు రాయబారులు” అని పిలువబడ్డారు (2 కొరింథీ. 5:20). వారు “పన్నెండు సింహాసనముల మీద” ఆసీనులైయున్నట్టు వర్ణింపబడ్డారు, (మత్తయి 19:28).

క్రీ.శ.30లో పెంతెకొస్తు దినాన యెరూషలేమునందు ఆ పన్నిద్దరి అధికారం

ఆరంభమయ్యింది. అది ఆ పన్నిద్దరికి మరణంవరకు మాత్రమే విస్తరింపజేసేది కాకుండ, "యుగ సమాప్తివరకు" కొనసాగేదై ఉంది (మత్తయి 28:20).

ఏ బోధ (సిద్ధాతం) విషయములోనైనా "సత్యస్వరూపియగు ఆత్మ యేదో, భ్రమపరచు ఆత్మ యేదో" వ్యత్యాసాన్ని ప్రతి క్రైస్తవుడు గుర్తించగలవాడై యుంటాడు: అతడు అడుగవలసిన ప్రశ్న ఒక్కటే – "ఇది అపొస్తలులనుండి వచ్చిందా?" "దేవుని ఎరిగినవాడు మన మాట వినును," "దేవుని సంబంధికానివాడు మన మాట వినడు" అని ఒక అపొస్తలుడు వ్రాశాడు (1 యోహాను 4:6).

"ఈ పద్ధతి (Gk.: *kanon*, the "canon" of apostolicity) చొప్పున నడుచుకొను వారికందరికి, అనగా దేవుని ఇశ్రాయేలునకు సమాధానమును కృపయు కలుగును గాక" (గలతీ. 6:16). పెద్దలున్నా, లేకున్నా అపొస్తలుల బోధ కానిది ఏదీ తనలోనికి తేబడకుండునట్లు జాగ్రత్తగా ఉండవలెనని స్థానిక సంఘం హెచ్చరింపబడింది. "మీలోను అబద్ధ బోధకులుందురు" అని పేతురు హెచ్చరించాడు (2 పేతురు 2:1). ఆ హేతువు చేతనే "సహోదరులారా, మీరు నేర్చుకొనిన బోధకు వ్యతిరేకముగా బేధములను ఆటంకములను కలుగజేయువారిని కనిపెట్టియుండుడని మిమ్మును బతిమాలుకొను చున్నాను. వారిలోనుండి తొలగిపోవుడి" అని పౌలు హెచ్చరించాడు (రోమా 16:17).

తన సొంత కార్యాలను చూచుకొనడానికిని, స్వయం పరిపాలనకును, ప్రతి స్థానిక సంఘం అపొస్తలుల యొక్క అధికారము కలదైయుంది. యెరూషలేము సంఘంలో పెద్దలు ఏర్పరచబడక ముందు, స్వయం పరిపాలనా సూత్రాన్ని అపొస్తలులు గుర్తించారు. ధర్మ కార్యాలకు సంబంధించిన కమిటీ యొక్క అత్యవసరత పరిస్థితి అక్కడ ఏర్పడింది. అక్కడ పన్నెండు మంది (అపొస్తలులు) సువార్తికులున్నా, సంఘానికి ఇన్‌చార్జిగా ఉన్నట్లు వారు తమ్మును భావించుకోలేదు. స్థానిక స్వయం పరిపాలనను వారు గౌరవించారు.

"శిష్యుల సమూహమునకు" దైవ ప్రేరేపితమైన వారి ఆజ్ఞ ఏమంటే, ఆ కమిటీ కొరకు మనుష్యులను (Gk.: *episkeptomai* అంటే), ఏరుకొనుమని అర్థం. అప్పుడు ఆ పన్నెండు మంది సువార్తికులు "వారిని" (ఆ పని కొరకు) నియమించుతామన్నారు (Gk.: *kathistemi*) అంటే, వారి స్వాధీనంలో ఉంచు అని (అపొ. 6:2, 3) అర్థం.

"సామాన్య జనులు" (అని నేడు తప్పుగా పిలువబడినట్టు) సభ్యులే ఏరుకొనడం అనే కార్యక్రమాన్ని జరిగించారు. ఆ ఏరుకొనడమనే కార్యక్రమాన్ని వారు ఎలాగు జరిగించారో అది దాఖలు చేయబడలేదు. ఓటింగ్ పద్ధతివలన గాని, వేరు విధంగా గాని, వారు ఎలాగు జరిగించినా, క్రొత్త నిబంధన సంఘం యొక్క స్వయం పరిపాలనా సూత్రాన్ని వారు అనుసరించారు.

లుస్త్ర, ఈకొనియ, అంతియొకయ అనే స్థానిక సంఘాలలో యిద్దరు సువార్తికులు – పౌలు, బర్నబా అనేవారు – ప్రతి స్థానిక సంఘములో వారికొరకు పెద్దలను నియమించారు (అపొ. 14:23). పెద్దలు ఏర్పరచబడింది పౌలు బర్నబాలచే కాదు, కాని కేవలం వారి చేత పెద్దలు నియమించబడ్డారు. లూకా ఉపయోగించిన *cheirotoneo* అనే పదంలో (*cheir*, "హస్తము"; *teino*, "చాపు") చేతులెత్తుట అనేదానిలో ఒకని పేరు అంగీకరించినట్టి భావం కన్పిస్తుంది. అలా ఏరుకొనడం అంటే, ఓటింగ్ చేయడంవలన అని అనిపిస్తుంది.

పెద్దలను సభ్యులు ఎన్నిక చేసికొనడాన్ని బట్టి, స్థానిక సంఘం యొక్క స్వయం పరిపాలనను పౌలు బర్నబాలు గౌరవించినట్టు లూకా యొక్క దైవ ప్రేరేపిత సందేశం సూచిస్తుంది. అలా సెలక్ట్ లేక ఎన్నిక చేయబడిన వారిని పౌలు బర్నబాలు పెద్దలుగా నియమించారు.

అలాగే, క్రేతు అనే ద్వీపంలోని స్థానిక సంఘాలను దర్శిస్తున్న తీతు అనే సువార్తికుడు పౌలు వద్దనుండి – పెద్దలుగా ఉండే మనుష్యులను "ఎంపిక చేయు" (Gk.: *episkeptomai)* అనే ఆజ్ఞను పొందలేదు గాని, "నియమించు" మనే ఆజ్ఞనే పొందాడు (Gk.: *kathistemi*) (తీతు 1:5).

యెరూషలేములో ధర్మ కార్యాలకు సంబంధించిన కమిటీ నియమించడంలో అపొస్తలులు ఏ గ్రీకు పదాన్ని ఉపయోగించారో (అపొ. 6:2, 3), పౌలు కూడా అదే పదాన్ని ఉపయోగించాడు. అదే పద్ధతి అనుసరింపబడినట్టయితే, క్రేతులోని స్థానిక సంఘాల సభ్యులు వారి వారి స్థానిక పెద్దలను ఏర్పరచుకొన్నారు, అప్పుడు తీతు వారిని ఆ పనికి నియమించాడు. దర్శించే తీతువంటివాడు వారి పేర్లు చెప్పేదానికంటే, స్థానికంగా ఉండే సభ్యులే తమ మధ్యనున్నవారిని బాగుగా ఎరిగియుంటారు గనుక వారు తమ పెద్దలను ఏర్పరచుకొనడం ఎక్కువగా భావ పూరితంగా ఉంటుంది.

పెద్దలులేని స్థానిక సంఘాలు "సువార్తికుని యొక్క పై విచారణ క్రింద" ఉండాలనేది తప్పుడు బోధయని పై ఉదాహరణ చూపిస్తుంది. బైబిలు ప్రకారం సువార్తికులకు ఏ అధికారమూ లేదు. వారు చేయవలసిందంతా కూడా అపొస్తలుల బోధను తిరిగి ప్రసంగించడమే.

క్రేతు అనే ద్వీపంలో తీతు "సంపూర్ణాధికారం"తో ప్రసంగించమని పౌలు చెప్పడంలో (తీతు 2:15), ఆ ద్వీపంలో ఉన్న స్థానిక సంఘాలన్నిటి మీద తీతు ఇన్‌చార్జిగా పెట్టబడినట్టు కొందరు ఊహిస్తారు. ఒక సువార్తికునికి "సంపూర్ణాధికారం" ఉండే ఒకే మార్గం, అంటే తప్పు చేయని ఉపదేశకుడై తీతు ఉండడానికి ఒకే మార్గమేమంటే, అపొస్తలులు అతనిపై చేతులుంచడమే (అపొ. 8:18 చూడు).

సువార్తికుడైన తిమోతిపై పౌలు చేతులుంచిన సంగతి మనకు తెలుసు (2 తిమోతి 1:6). అందువలన, క్రేతులోని స్థానిక సంఘాలలో తీతును విడిచి రాకముందు పౌలు అతని మీద కూడా చేతులు వేయలేదని తలంచడం కారణ రాహిత్యమైయుంటుంది. పౌలుచే అద్భుత సంబంధమైన చేతులు వేయబడకుండ తీతుకు "సంపూర్ణాధికారం" ఉండడం అసాధ్యం (ఈ అధికారం కూడా అపొస్తలుల బోధ చేయడానికే).

పెద్దలు నియమించబడిన తరువాత, మొదటనుండి ఉన్న స్థానిక సంఘం యొక్క అధికారం స్థానిక సంఘంతోనే ఉంటుంది. అలాగే, పెద్దలను ఏర్పరచుకొనడంలో ఏ అధికారంతో స్థానిక సంఘం జరిగించిందో అదే అధికారంతో నమ్మకస్థులుకాని పెద్దలను సంఘం దించి వేస్తుంది.

"శిష్యులను తమవెంట ఈడ్చుకొని పోవలెనని వంకర మాటలు పలుకు మనుష్యులు మీలోనే బయలుదేరుదురు" అని ఎఫెసీ స్థానిక సంఘ పెద్దలను హెచ్చరించాడు (అపొ. 20:29, 30). ఇద్దరు ముగ్గురు సాక్షులతో ఒక "పెద్దమీద దోషారోపణ చేయబడినప్పుడు," ఆ

పెద్ద "అందరి యెదుట బహిరంగంగా గద్దింపబడాలి" (1 తిమోతి 5:19, 20).

ఆపనమ్మకస్థులైన పెద్దలు తిరస్కరింపబడ వీలులేదనడంలో అర్థం లేదు. తప్పక, ఏ అధికారంతో స్థానిక సంఘం ఒకని నాయకత్వానికి పెట్టిందో, అదే అధికారం అతన్ని దించి వేస్తుంది.

సంఘపు పెద్దలు నియమింపబడినా, నియమింపబడకపోయినా స్థానిక సంఘమందు ఉంచబడిన స్వయం పరిపాలన, సభ్యులు "కూడడానికిని," వారి సహవాసంనుండి "దుష్టులైన మనుష్యులను తొలగించడానికి" అనుమతిస్తుంది (1 కొరింథీ. 5:4, 13). "అక్రమముగా నడచుకొను ప్రతి సహోదరునినుండి" క్రైస్తవులు తొలిగి పోవలసియుంది (2 థెస్స. 3:6).

అలాగే, అపొస్తలుల బోధకు అనుకూలంగా ఉన్నంతవరకు, స్థానిక సంఘంయొక్క అనుదిన చర్యలు, స్థానిక సంఘంచేతనే నిర్ణయించబడాలి. అపొస్తలుల బోధ సమాజంగా కూడాలని ప్రత్యేకించి చూపింది గాని (హెబ్రీ. 10:25), అలాటి సమాజపు కూడిక ఎవరో ఒకరి యింటిలోనా, అద్దె ఆడిటోరియంలోనా, చర్చ్ బిల్డింగ్‌లోనా అనే విషయం ప్రత్యేకించి చెప్పలేదు. స్థానిక సభ్యులే ఆ సంగతిని నిర్ణయిస్తారు.

"ఒకనికొకనికిని," "దేవునికిని" "ఆత్మ సంబంధమైన" పాటలు పాడవలెనని అపొస్తలుల బోధ ప్రత్యేకించి చెప్తుతోంది (కొలస్సీ. 3:16). ఏ పాటల పుస్తకాన్ని ఉపయోగించాలి, పాటలు ఎవరు నడిపించాలనేది పూర్తిగా స్థానిక సంఘం నిర్ణయమైయుంటుంది.

లేఖన పఠనాన్ని అపొస్తలుల బోధ ప్రత్యేకించి చెప్తుతోంది (కొలస్సీ. 4:16; 1 థెస్స. 5:27), మరియు అన్యోన్య క్షేమాభివృద్ధి కూడా చెప్పబడింది (1 థెస్స. 5:11). ఈ విధంగా మన క్రైస్తవ కూడికల్లో యివి చేర్చబడడం అత్యవసరం, అయితే ఈ కూడికల్లో ఈ కార్యక్రమాలు ఎంతసేపు కొనసాగాలి అనేదాన్ని స్థానిక సంఘం నిర్ణయించవలసి యుంటుంది.

"తాను వర్ధిల్లిన కొలది" ప్రతి క్రైస్తవుడు "వారంలో మొదటి దినాన" (1 కొరింథీ. 16:1, 2) కానుకలు సమర్పించవలసిందిగా కూడా అపొస్తలుల బోధ ప్రత్యేకించి చెప్పింది. దీనికి తోడు, ప్రత్యేకమైన కానుకలు సమర్పించినట్టు అనుమతింపబడిన మాదిరిని మనం కనుగొంటాం (అపొ. 11:27-30). అపొస్తలుల కాలంలో ఆ కానుకలు ఉల్లాసపు వేడుకలకొరకు కాదు గాని, మనం ఎరిగిన రెండు ప్రత్యేకమైన ఉద్దేశములకొరకు మాత్రమే: ధర్మసంబంధమైన సహాయంకొరకు (అపొ. 24:17; రోమా 15:25; 2 కొరింథీ. 8:1-5; గలతీ. 2:10) మరియు సువార్త ప్రకటనకొరకు (1 కొరింథీ. 9:14; ఫిలిప్పీ. 4:14-16).

అపొస్తలుల బోధలో ప్రభురాత్రి భోజనాన్ని జరిగించడం ఒకటి, అయితే అది ఎంత తరచుగా జరగాలి అనే విషయం ప్రత్యేకించి చెప్పబడలేదు. అయినా (అపొస్తలుడు హాజరైయుండగా) అంగీకరింపబడిన ఒక మాదిరి ఉన్నందున "వారంలో మొదటి దినం" "రొట్టె విరుచుటకు" సంఘమంతయు కూడివచ్చిన మాదిరి చొప్పున (అపొ. 20:7), నేడు కూడా అదే జరిగించడం యుక్తమైయుంటుంది.

సోమవారంనుండి శనివారంవరకు "ఒకని నొకడు హెచ్చరించుచు ఆ దినము (ప్రభువు దినము) సమీపించుట వారు చూచుకొలది, మరి ఎక్కువగా చేయుచు" (హెబ్రీ. 10:25)

వారి సృష్టికర్తను, వారి రక్షకుని, పరిశుద్ధాత్మను ఆరాధనయందు పూజించుతూ, ఒకని కొకడు క్షేమాభివృద్ధి కలుగజేసికొనడానికిని ప్రేమగల క్రైస్తవులు సంతోషకరమైన కూడికకు ఎదురు చూస్తూ ఉంటారు (యోహాను 4:24; 1 థెస్స. 5:11). "ఆరాధించుటకు వెళ్లుదము" అని జనులు నాతో అనినప్పుడు "నేను సంతోషించితిని" అని కీర్తన. 122:1ని క్రైస్తవుడు అనుసరించవచ్చు. తన కొరకు పరలోకము ఏమి చేసిందో దాని విషయమై అతడు గాఢమైన అభినందన కలిగియుంటాడు, మరియు దాన్ని వ్యక్తపరచాలనే అవసరమును అతడు తలంచుతూ ఉంటాడు:

> దుప్పి నీటివాగులకొరకు ఆశపడునట్లు
> దేవా, నీకొరకు నా ప్రాణము ఆశపడుచున్నది.
> నా ప్రాణము దేవునికొరకు తృష్ణగొనుచున్నది
> జీవముగల దేవునికొరకు తృష్ణగొనుచున్నది
> దేవుని సన్నిధికి నేనెప్పుడు వచ్చెదను? ఆయన
> సన్నిధిని నేనెప్పుడు కనబడెదను?
> – నీ దేవుడు ఏమాయెనని వారు నిత్యము నాతో అనుచుండగా
> రాత్రింబగళ్లు నా కన్నీళ్లు నాకు అన్నపానములాయెను.
> జనసమూహముతో పండుగ చేయుచున్న సమూహముతో
> నేను వెళ్లిన సంగతిని సంతోషము కలిగి స్తోత్రము చెల్లించుచు
> నేను దేవుని మందిరమునకు వారిని నడిపించిన సంగతిని
> జ్ఞాపకము చేసికొనగా నా ప్రాణము నాలో కరగిపోవుచున్నది
> (కీర్తన. 42:1-4).

## బాప్తిస్మము: విభాగించు గీతయైయున్నది

| బాప్తిస్మమునకు ముందు | | బాప్తిస్మము తరువాత |
|---|---|---|
| పాపముల దోషము | మత్తయి 28:18-20;<br>మార్కు 16:15-18;<br>లూకా 24:46-49 | పాపక్షమాపణ |
| రక్షింపబడనివాడు | మార్కు 16:16;<br>1 పేతురు 3:21 | రక్షింపబడినవాడు |
| పాపములు కడిగి వేయబడలేదు | అపో. 22:16 | పాపములు కడిగి వేయబడ్డాయి |
| పరిశుద్ధాత్మ అను వరము లేదు | యోహాను 14:17;<br>అపో. 2:38; 5:32;<br>గలతీ. 4:6; ఎఫెసీ. 1:13, 14 | పరిశుద్ధాత్మ అను వరము<br>స్వాస్థ్యమును గూర్చిన<br>వాగ్దానము |
| అపవాది పిల్లలు | యోహాను.8:44;<br>2 కొరింథీ. 6:16 | దేవుని పిల్లలు |
| క్రీస్తులో లేరు | రోమా 6:3; గలతీ. 3:27 | క్రీస్తులో ఉన్నారు |
| దేవుని రాజ్యములో లేరు | యోహాను 3:5; కొలస్సీ. 1:13 | దేవుని రాజ్యములో ఉన్నారు |
| సంఘము అనే ఒకే<br>"శరీరం"లో లేరు | 1 కొరింథీ. 12:13;<br>ఎఫెసీ. 1:22, 23 | ఒక్క "శరీరమనే" ఆయన<br>సంఘంలో ఉన్నారు |
| ఆత్మసంబంధమైన దీవెనలలో<br>ఏదియు లేనివారు | ఎఫెసీ. 1:3 | ఆత్మసంబంధమైన ప్రతి<br>ఆశీర్వాదము కలవారు |
| సమృద్ధియైన జీవము లేనివారు | యోహాను 10:10 | సమృద్ధియైన జీవముగలవారు |
| పరలోకములో స్వాస్థ్యము<br>భద్రము చేయబడని వారు | 1 పేతురు 1:4 | పరలోకమందు స్వాస్థ్యము<br>భద్రపరచబడిన వారు |